

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



శనివారం 14 జూన్ 2025 4 పేజీలు


# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## - స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, అధికారులు



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.45 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న జిల్లా పాలనాధికారికి అదనపు కలెక్టర్లు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్‌కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులతో భేటీ అయ్యి జిల్లా స్థితిగతులు, స్థానిక పరిస్థితుల గురించి వారితో చర్చించారు. అంతకుముందు కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఆయన ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అదనపు కలెక్టర్లతో పాటు ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

# బిజెపి పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

## - ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి



**సూర్య- బిక్కనూర్**

బిజెపి పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి చెప్పారు. శుక్రవారం మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు శివరాజు ఇటీవల అనారోగ్యానికి గురైన విషయాన్ని తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని తాను అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### భు భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన

# దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించండి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అన్ని అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాల్వంచ మండలం పార్డిపెట్ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నా రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసున్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఒక చక్కని వేదిక భూభారతి ఆర్ఓఆర్ చట్టం అని ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు పెట్టుకొంటె ప్రభుత్వ అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని సూచించారు. దరఖాస్తుల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది చేస్తున్న కసరత్తును పరిశీలించి తమ సమస్యలను తీరుస్తారనే నమ్మకంతో రెవెన్యూ సదస్సులలో రైతులు భూ సంబంధ సమస్యలపై దరఖాస్తులు పెట్టుకుంటున్నారని. వారు పెట్టుకునే ప్రతీ ఒక ప్రతి అర్జీని ఆ అర్జీకి సంబంధించిన భూ వివరాలను రెవెన్యూ రికార్డులలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

దరఖాస్తులన్నింటిని కచ్చితంగా ఆన్లైన్లో పొందుపరిచాలని, ఆలస్యం చేయకుండా అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి భూమికి సంబంధించిన త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ హిమబిందు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మొక్కలకు నీరు పోశారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇంకా ప్రారంభించని ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా చూడాలని ఎంపీడీవో శ్రీనివాస్ ను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక



కొరత రాకుండా లబ్ధిదారులు ఉచితంగా ఇసుకను తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీణ, మండల ప్రత్యేక అధికారి శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.


సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ.. తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు

19వ వార్షికోత్సవ

శుభాకాంక్షలు

సూర్య
www.suryaa.com

మహేష్ గౌడ్
జిల్లా అధ్యక్షుడు
జిల్లా గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం



సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ..
తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ
పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు

19వ వార్షికోత్సవ

శుభాకాంక్షలు



ఏనుగు రవీందర్ రెడ్డి
మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ
అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్

సూర్య
www.suryaa.com

బాడీ శ్రీనివాస్
13 వార్డ్ మాజీ కౌన్సిలర్,
టీచర్స్ కాలనీ, బాన్సువాడ

# టీయూసిఐ జిల్లా, రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ

**సూర్య బాల్కొండ**

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టీయుసిఐ ఆధ్వర్యంలోబాల్కొండ మండలం కిసాన్ నగర్ సీజె బీడీ కంపెనీలో ఈనెల 19న జరిగే టీయుసిఐ జిల్లా మహాసభ 21,22,జరిగే రాష్ట్ర మహాసభ లను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీయుసిఐ) రాష్ట్ర కార్యదర్శి ఎం ముత్తన్న మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో కార్మికులు కొట్లాడి 8 గంటల పని దినాన్ని సాధించుకోవడం జరిగిందని కానీ దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో పెట్టుబడిదారులైన ఆదాని అంబానీలకు కార్మిక వర్గ ప్రయోజనాలను తాకట్టు పెట్టి ఎలాంటి హక్కులు చట్టాలు లేకుండా నియంతృత్వ ధోరణి అవలం



బిస్తున్నారని అందులో భాగమే గుజరాత్ లో కొన్ని కంపెనీల్లో 12 గంటల పని విధానాన్ని అమలు చేయడం జరుగుతుందని వారు అన్నారు కార్మికులు సాధించుకున్నటువంటి 44 చట్టాలను మోడీ ప్రభుత్వం 15 చట్టాలను తీసివేసి 26 చట్టాలను నాలుగు కోడ్స్ గా తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నటువంటి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు అదేవిధంగా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26000 అమలు చేయాలని కోరారు సంఘటిత అసంఘటిత కార్మి కులకు నెలకు కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరి ంచాలని ఎన్ పి ఎస్,యూపిఎస్ ను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని వారు డిమాండ్ చేశారు అందులో భాగ మే ఈ నెల 19న సిరికొండ మండల కేంద్రంలో గతాన్ని సమీక్షించుకొని వర్తమానాన్ని అధ్యయనం చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం కోసం జరిగే టి యు సి ఐ ఈ నెల 19న జరిగే జిల్లా మహాసభ,మరియు 21,22,న నిజామాబాద్ పట్టణ కేంద్రంలో జరిగే రాష్ట్ర మహాసభ ను విజయవంతం చేయాలని వారు కార్మిక వర్గాన్ని కోరడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎండీ నజీర్, నిమ్మల నిఖిల్,బాబులాల్ ఎండి ఫాయల్ తులసి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బడిబాట వారోత్సవాలు

**సూర్య రెంజల్**



ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు అమ్మ మాట అంగన్వాడి బడి బాట వారోత్స వాలను నిర్వహిం చడం జరుగుతుం దని ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య తెలిపారు. శుక్రవారం మండలంలోని సాటాపూర్ అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ర్యాలీని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. రెండున్నర సంవత్సరాలు దాటిన చిన్నా రుల ఇంటికి వెళ్లి వారిని అంగన్వాడి కేంద్రాలలో చేర్పించుకోవడం జరిగిం దన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు, వారి కి మంచి నాణ్యమైన విద్య బోధన తో, ఆట– పాటలను కూడా నేర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఏఎల్ఎంఎస్సి కమిటీని చిన్నారుల తల్లుల తో ఏర్పాటు చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ కార్యకర్త సావిత్రి, ఆరోగ్య కార్యకర్తలు సరస్వతి, జమున, ఆశా వర్కర్లు, చిన్నారుల తల్లులు, చిన్నారులు ఉన్నారు.

## బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలి

**సూర్య- బిక్కనూర్**



బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించేందుకు పిల్లల తల్లిదండ్రులు ముందు కు రావాలని, జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. శుక్రవారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో పలకలపై ఓనమాలు దిద్దించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో ఉన్న మౌలిక వసతుల గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం జరుగుతుందని, త్వరలో ప్రభుత్వ పాఠశాలలో ఎల్కేజీ,యూకేజీ ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సూర్యకుమారి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, నాయకులు వినోద్ గౌడ్, శశి, ఉపాధ్యాయురాలు శ్వేత చిన్నారులు ఉన్నారు

## భూభారతి ద్వారా వేగంగా రైతు సమస్యల పరిష్కారం

**- ఆర్డిఓ వీణ**

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ప్రారం భించిన భూభారతి ద్వారా వేగంగా రైతుల భూ సమస్యలు పరి ష్కారం అవుతాయని ఆర్డిఓ వీణ చెప్పారు. శుక్రవారం మండలంలోని రామేశ్వర్ పల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ సమస్యలు ఉంటే లిఖిత పూర్వకంగా రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో దీర్ఘకా లికంగా పెండింగ్ లో ఉన్న రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మ కంగా భూభారతిని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీత, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కల్ల బాపు రెడ్డి, చేపూరి రాజు, వినోద్ గౌడ్, శశి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయనిధి

# చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య,లింగంపేట్**



మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాల లబ్ధి దారులకు కల్యాణ లక్ష్మి,శాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ అందజేశారు.అనంతరం లింగంపేట్ మండలంలోని నల్లమడుగు పెద్ద తండా, పోతాయిపల్లి,లింగంపేట్ మండల కేంద్రంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్,ఎల్లారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,సోషల్ మీడి యా కోఆర్డినేటర్ నగేష్, కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులు వంజరి ఎల్లమయ్య,దురిశెట్టి అశోక్,గొల్ల సాయిరాం, వాహబ్,సుప్పాల రాజు,కొడ రవి,ఏదుల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

**-పంచాయతీ కార్యదర్శి అశ్వక్**

**సూర్య,లింగంపేట్**



నిలువ నీరు ఉంచకుండా ఇంటి చుట్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు పోల్కంపేట్ పంచాయతీ కార్యదర్శి అశ్వక్ సూచించారు.శుక్రవారం లింగంపేట్ మండలంలోని పోల్కం పేట్ గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో కుండీ లు,తొట్టీలలో ఉన్న నిలువ నీరు పారబోయించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ నిలువ నీరు ఉంచడం వలన దోమలు చేరి రోగాల బారిన పడతారని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎం రజిని,ఎంఎల్ హెచ్, గణేష్,ఐకెపి సీసీ మనసూర్,అంగన్వాడీ టీచర్, ఐకెపి వివిఓ నవనీత రాణి,ఆశ కార్యకర్త, గ్రామస్తులు యాదగిరి, రాందాస్,నాగరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## పట్టణ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మరుగు దొడ్ల నిర్మా ణం లేక విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, మరుగు దొడ్ల నిర్మాణా నికి నిధులు కేటాయించాలని మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో పట్టణ బిజెపి నాయ కులు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. అలాగే గతంలో పట్టణంలో రోడ్డు వెడల్పు సమయం లో నిరుపేదల ఇండ్లు కోల్పోయారని, వారు ప్రస్తు తం అద్దె ఇండ్లలో నివసి స్తున్నారని వారిని ఆదుకోవాలని, అలాగే రాజకీయ అండదండలతో కోర్టు స్టే తెచ్చుకొని రోడ్డు వెడల్పు పనులు మధ్యలోనే ఆగిపోయాయని, తిరిగి రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నా రు. స్పందించిన ఎమ్మెల్యే 15 రోజుల్లో రోడ్డు వెడల్పు కు సంబంధించిన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహి ంచి చర్యలు తీసుకుంటానని, మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు కేటాయి స్తానని హామీ ఇచ్చినట్లు ఉప్పరి రమేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల జనరల్ సెక్రెటరీ అత్తిలి తిరుమలేష్, సీనియర్ నాయకులు గంధం రాజు, జేపీ చంద్రశేఖర్ గౌడ్ ఉన్నారు

# కిట్స్'లో ఉత్సాహంగా ఫేర్వెల్ పార్టీ

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరంలోని కాకతీయ మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యా ర్థులు శుక్రవారం ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు.స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో కార్యక్రమం నిర్వహించగా.. ముఖ్య అతిథిగా డైరెక్టర్ రజినీకాంత్ హాజర య్యారు.ఈ సందర్భంగా డైరెక్టర్ రజినీకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసు కురావాలని సూచించారు.అనంతరం విద్యార్థినుల నృత్యాలు అలరిం చాయి. సాంప్రదాయ చీరకట్టులో విద్యార్థినుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సెల్వరాజ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ సాయ రెడ్డి, వేణుగోపాల్, ఆయా విభాగాధిపతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని కలిసిన జనరల్ సెక్రటరీ

**సూర్య- బిక్కనూర్**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్య క్షుడు బొమ్మ మహేష్ కు మార్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులైన బద్దం ఇంద్రకరణ్ రెడ్డి శు క్రవారం మర్యాద పూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీలో సము చిత స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లాలో పార్టీ బలోపే తానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రె స్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నాయకులు పల్లె రామచందర్ గౌడ్ నాయకులు ఉన్నారు.

## కోదండ రామాలయ హుండీ లెక్కింపు

**సూర్య,బీర్కూర్**



మండలంలోని వెలిసినటువంటి కోదండ రామాలయం లో శు క్రవారం భక్తుల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులు హుం డీ డబ్బులను లెక్కించారు. హుండీ లెక్కింపులో భాగంగా ఆలయానికి వచ్చిన 32 వేల రూపాయలు గత నాలుగు నెలల కాలంలో ఆదాయం వచ్చినట్టు ఆలయ కమిటీ సభ్యులు మేకల విఠల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్,మారుతి,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకు అక్షరాభ్యాసం




**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని ఆర్గొండ గ్రామంలో 'అమ్మకు అక్షరాభ్యాసం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉల్లాస్ అనే కార్యక్రమంలో భాగ ంగా వయోజన విద్యా శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతోంది. ఇందులో మహిళా సంఘాల సభ్యులకు చదువు పట్ల ఉన్న విలువలు, సమాజంపై చదువు కలిగిం చే లాభాలు గురించి వివరించారు. అక్షరాభ్యాస కార్యక్రమంలో భాగంగా సరస్వతి మాతకు పూజలు నిర్వహించి, మహిళలకు విద్య ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మాట్లా డిన ఎంఈఓ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలని, అవసర మైతే పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదవాలని సూచించారు. కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్ అడ్మిషన్లు కొనసాగుతున్నాయని తెలియజేశారు. ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ, బ్యాంక్ లావాదేవీలు చేయాలన్నా, ఏటీఎం పొందాలన్నా చదువు తప్పనిసరని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘ అధ్యక్షురాలు పుష్ప, సభ్యులు సుమలత, ఏపీఎం సాయిలు, సీసీ సాయిలు, సీఏ ఇందిరా, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్ర మం ఎంతో ఉత్సాహంగా జరిగింది.

## బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోండి

**- అదనపు కలెక్టర్కు వినతి**

**సూర్య -బాన్సువాడ**



బాన్సువాడ నియోజకవర్గం నసురు ల్లాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామ ంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై చర్యలు చేపట్టాలని కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం మిర్జాపూర్ గ్రామానికి చెందిన సబ్బిడి రమేష్ అదనపు కలెక్టర్ విక్టర్ కు వినతి పత్రం అందజేశారు. బెట్టింగు లు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలోని యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చూసుకోవాలని బాధ్యత ప్రజలందరి పైన ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రజలను చెడు వ్యసనాలకు బానిసలు చేస్తున్న వారిని వదిలేది లేదని హెచ్చరించారు. అక్రమ మద్యం అమ్మకాలకు తాను ఎప్పుడూ వ్యతిరేకమేనన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తున్నానని లైసెన్స్ లేని షాపులపైచర్యలుతీసుకుంటానని తాను విడుదల చేసిన మ్యానిఫెస్టోలో పొందుపరిచానని వివరించారు.

## మాదక ద్రవ్యాల మీద అవగాహన సదస్సు

**సూర్య రెంజల్**



మాదక ద్రవ్యాలను నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ భాగ్యస్వాము లు కావాలని ఎస్సై చంద్రమోహన్ సూచించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని పోలీస్ స్టేషన్ ప్రాంతంలో మదక ద్రవ్యాల నిర్మూలిద్దాం... తెలంగాణ ప్రగతిని సాధిద్దాం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు ఎస్సై పేర్కొన్నారు. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారాన్ని అందిం చినట్లయితే వారికి తగిన పారితోషకం ఇవ్వడంతో, పేర్లను కూడా గొప్యం గా ఉంచడం జరుగుతుందన్నారు. గ్రామాలలో మాదక ద్రవ్యాల పట్ల ప్రజ లు అవగాహన కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్, గంజాయి, కల్తీ కల్లు తాగి జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. మాదక ద్రవ్యాలను నిర్మూలిం చాలని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు ఉన్నారు.

## సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ చొరవతో సిఎం ఆర్ ఎఫ్ చెక్కును మంజూరు చేయించడం జరిగింది ఇట్టి చెక్కును ఈరోజు బాల్కొండ కాంగ్రె స్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అందించడంతో పాటు ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి, సునీల్ కుమార్ కు బాల్కొండ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాద ములు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ , మైనారిటీ అధ్యక్షులు జావీద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ మండల యూత్ అధ్యక్షులు అరవింద్, ఉపాధ్యక్షులు విక్కీ, యూనిస్, శ్రీనివాస్, సతీష్, వినేష్ ,నిజ్జు, సంతోష్,తేజ, నవీన్, సాయన్న,సయ్యద్ రియాజ్, నగేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులు పంపిణీ

**సూర్య- బాన్సువాడ రూరల్**



బాన్సువాడ మండలం బోర్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏక రూప దుస్తులు, నోట్ పుస్తకాలు శు క్రవారం బోర్లం గ్రామ మాజీ ఎంపి టిసి సభ్యు రాలు శ్రీమతి పెద్దపట్లోళ్ల శ్రావణి దేవేందర్రెడ్డి అందజేశారు. జడ్పీహెచ్ఎస్ బోర్లంలో పాఠశాల ప్రారంభం తర్వాత ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థినివిద్యార్థులకు నోట్ బుక్స్, యూని ఫార్మ్స్ పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు క్రమ ం తప్పకుండా స్కూ ల్కు హాజరై ఉత్తీర్ణ శాతాన్ని పెంచాలన్నారు. విద్యార్థు లకు నాణ్యతతో కూడి న భోజనాన్ని అందజేయాలని ఆమె అధ్యాపక బృందానికి సూచించారు. పాఠశాల అభివృద్ధి విషయంలో తాను ఎల్లవేళలా సహాయ సహకారాలను అందిస్తానన్నారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు వెంకటరమణ , బొర్లం మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్నె విట్టల్, ఉపాధ్యా యులు పద్మ, శ్రీనివాస్ , సరిత , నరసింహచారి, ఆనంద్ కుమా ర్, రాజ్ కుమార్ , హమీద్, రత్నయ్య, తేజ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి

**-కాసులబాలరాజ్**

**సూర్య- బాన్సువాడ రూరల్**



వర్షం పడగానే రోడ్లపై మురుగు నీరుచేరుతుందని,దీంతో పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారి మురుగు కాలు వలను ఆయన శుక్రవారం పరిశీలించారు. డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తాచెదాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకు పోతే మురుగునీరు రోడ్లపై వచ్చే అవకాశం ఉందన్నారు. మున్సిపల్ సిబ్బంది నిత్యం పర్యవేక్షణ చేస్తూ పట్టణంలో చెత్త నిలువ ఉండకుండా చూడాలన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, నాయకులు ఎజాజ్, బాబా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడే" కార్యక్రమాన్ని నిర్వహించిన హెల్త్ సూపెర్వైజర్

**సూర్య రాజంపేట**





రాజంపేట గ్రామంలో శు క్రవారం "ఫ్రైడే డ్రైడే" కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపెర్వై జర్ మహమ్మద్ మంజూర్ మాట్లాడుతూ, వర్షాకాలం సమయంలో వ్యాపించే వైరల్ జ్వరాలు, మలేరియా, డెంగ్యూల వంటి వ్యాధుల నివారణకు వ్యక్తిగత పరిశు భ్రత, పరిసరాల శుభ్రత ఎంతగానో అవసరమని తెలియజేశారు. ప్రజల్లో జాగ్రత్తలపై అవగా హన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది చందబిబి, నాగలక్ష్మి, ఏఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామస్తులూ కార్యక్రమానికి మంచి స్పందన కనబరిచారు. ఆరోగ్యంగా ఉండాలంటే శుభ్రతే ఆధారం అని నిర్వాహకులు తెలిపారు..

## రెవెన్యూ సదస్సులను రైతులు దరఖాస్తుల స్వీకరణ

**సూర్య రెంజల్**




రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టంతో భూ సమస్యలను పరి ష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని రైతులు విని యోగించుకోవాలని తహసిల్దార్ శ్రావణ్ కుమార్ సూచించారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలో రైతు వేదికలో రైతు రెవెన్యూ సద స్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవెన్యూ సిబ్బంది గ్రామాలలో ప్రత్యేక ంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం ద్వారా సాదా బై నామాలు, కోర్టు కేసులు, గ్రామ కంఠం, ఆబాది వంటి సమస్యలను పరిష్కరించుకునేందుకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. భూ సమస్యలను భూ భారతి చట్టం ప్రకా రం 60 నుండి 90 రోజుల్లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్, రాజు, సీనియ ర్ అసిస్టెంట్ మన్సూర్,జూనియర్ అసిస్టెంట్ గౌతమ్, రెవెన్యూ సర్వేరు, సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

### ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి 16 వార్షికోత్సవం

## ఆలయ కమిటీ సభ్యులకు ఘనంగా సన్మానం

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మహి మాన్వితమైన పుణ్యక్షేత్రంగా విరా జిల్లుతున్న, కొలిచిన వారికి కొంగు బంగారం లా భక్తుల పాలిటి రక్షణ కవచంలా స్వామివారిని కొలిచిన వారికి అష్టైశ్వర్యాలు కలిగించే శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ 16వ వార్షి కోత్సవం సందర్భంగా, ఆలయ కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమ ంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## కీటక జనతా వ్యాధుల పై అవగాహన

**సూర్య రెంజల్**



వర్షాకాలంలో కీటక జనతా వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని వైద్య అధికారి వినయ్ కుమార్ సూచించారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ సమక్షంలో అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...కీటక జనిత వ్యాధుల పై అవగాహన, జాగ్రత్తలు పరిసరాల పరిశుభ్రత, శుభ్రమైన త్రాగునీటి సరఫరా, సూచనలు సలహాలు తెలియజేస్తూ సమీక్ష చేయటం జరిగినది.రాబోయే రోజులలో గ్రామాలలో దోమల ద్వారా విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉంటుందని, తప్పకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి శు క్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించడం ద్వారా ప్రజలలో కొంత మార్పు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారులు కరిపే రవీందర్, చింతల శ్రావణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి రఫీ హైమద్, విద్యాధికారి ఆంజనేయులు,పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**సూర్య మాక్లూర్**




డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని ఎస్ఐ రాజశేఖర్ అన్నా రు.మండల పరిధిలోని దాస్ నగర్,డాక్ ఫారం గ్రామాలలో శుక్రవా రం ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.గంజాయి,డ్రగ్స్,మత్తు మందులు,గుట్కాలు ప్రమాదకరమన్నారు.సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంకు ఖాతా,ఏటీఎం పిన్ నెంబర్లు,ఓటిపి వివరాలు చెప్పవద్దన్నారు.ఆశ చూపిస్తే వాటికి అకర్షితులు కావద్దని సూచించారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం

**- జిల్లా పర్యవేక్షకులు మంథని సామెల్ మాదిగ**

**సూర్య ఎల్లారెడ్డి**

జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో విజయవంతంగా జరుపుకుందామని. శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యెల్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముప్పై సంవత్సరాల క్రితం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అనే ఒక సామాజిక ఉద్యమం నిర్విరామంగా పోరాడి విజయం సాధించిందని, ఆనాటి మాదిగ ఉద్యమం నేడు అన్ని వర్గాల ప్రజలకు కూడా అనేక హక్కులు అందించి మాదిగల ఉద్యమం



మానవతా ఉద్యమం గా మారిందని అన్నారు. ఈ జూలై 7 న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో మండలాలలో ఘనంగా జరుపుదామని అందుకు అన్ని గ్రామాల్లో సంస్థగత నిర్మాణాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు..జిల్లా పర్యవేక్షణలో భాగంగా ఈరోజు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యుల సమావేశం జరిగిందన్నారు. ఎల్లారెడ్డి లో నూతన జెండా నిర్మాణాలను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో కంతి పద్మారావు మాదిగ,కొత్తోల్ల యాదగిరి మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి భూమిగారి రాజు మాదిగ, మండల ఉపాధ్యక్షులు,గుడ్డెనోల్ల మానయ్య, దాసు,గుడ్డెనోల్ల సాయిలు, బాల పోచయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పోచమ్మ, మహాలక్ష్మి బోనాలు

**సూర్య- నవీపేట్**




మండలంలో గల నాళేశ్వర్ గ్రామంలో శుక్రవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ, మహాలక్ష్మి బోనాల పండుగను నిర్వహించారు. ఆడపడుచులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అన్నము, పాలు, పెరుగు, బెల్లం తో వండిన బోనాన్ని కుండలో అలంకరించి వేపాకులు, పసుపు కుంకుమతో శృంగారించి దీపం వెలిగించి శివసత్తులు, పోతరాజుల విన్యాసాలు, డప్పు చప్పులతో కోలాహాలంగా ఊరేగింపుతో అమ్మవారి ఆలయానికి చేరుకొని బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ. గ్రామంలో 4 వందల మున్నూరు కాపు కుటుంబాలు ఉన్నాయని, మేము మా గ్రామంలో ఏర్పాటు చేసుకున్న మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో కుల బంధువులంతా కలిసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాకాలంలో వచ్చే మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు అంటు వ్యాధులు ప్రబలకుండా, మంచి వర్షాలు కురిసి పాడిపంటలు సల్లగా ఉండేలా చూడాలని పోచమ్మ, మాహాలక్ష్మి అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మగ్గరి హన్మండ్లు, మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్, నర్సింగ్ రావు, కారడి లక్ష్మణ్, చిన్నదొడ్డి ప్రవీణ్, శ్రీనివాస్, గణేష్, సంజీవ్, రమేష్, సురేష్, సంపత్, పోతన్న, సుధాకర్, శ్రీనివాస్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐకేపీలో అమ్మకు అక్షరాభ్యాసం

**సూర్య,లింగంపేట్**



చదువుకు వయసుతో సంబంధం లేకుండా విలువలతో కూడిన చదువును అభ్యసించాలని మహిళా సంఘ సభ్యులకు ఎంపీడీవో నరేష్ సూచించారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి భవనంలో అమ్మకు అక్షరాభ్యాసం అనే కార్యక్రమంలో పాల్గొని పండితులు శంకర్ పంతులుతో సరస్వతి దేవికి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మహిళ చదువు పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని అన్నారు.సమాజం పట్ల చదువు వల్ల కలిగే లాభాల గురించి వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం చామంతుల శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, లింగంపేట్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సిద్ధిక్,సిసి మెహెర్,వివో ఏలు మమత,అశోక్, సవిత,కవిత,సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## అమ్మకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వాహణ

**సూర్య,బీర్కూర్.**




బీర్కూరు మండల కేంద్రంలోని బరంగేడిగి గ్రామంలో శుక్రవారం రోజు అమ్మకు అక్షరాభ్యాసం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ వయోజన విద్యలో భాగంగా ప్రతి ఒక్కరు చదువు తప్పనిసరిగా నేర్చుకోవాలని 100% అక్షరాభ్యాసం సాధించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో చదువు అనేది చాలా ముఖ్యమని చిన్న, పెద్ద తేడా అని లేకుండా ప్రతి ఒక్కరికి చదువు రావాలని చదువుతోనే గౌరవ మర్యాదలు పెరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు గంగాధర్, నాగలక్ష్మి, పండరి, మమత మరియు డ్వాక్రా గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాల అడిట్ నిర్వాహణ

**సూర్య,బీర్కూర్.**



మండలకేంద్రంలోని మండల సమాఖ్యలలో గ్రామ సంఘాల ఆడిట్ ను ఆడిటర్ లు రాముగౌడ్ ,సంగమే శ్వర్ శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆర్థిక లావాదేవీల ఆడిట్ చేస్తున్నట్లు ప్రతి ఒక్క గ్రూపుకు సంబంధించి ఆడిట్లను నిర్వహిస్తామని వారు తెలిపారు. వారి వెంట ఏపీఎం గంగాధర్ యాదవ్, సీసీలు నాగలక్ష్మి, మహేందర్ తదితరులు ఉన్నారు.

## ముగిసిన సదస్సులు భారీగా దరఖాస్తులు

**సూర్య మోర్తాడ్**



గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలోనూ భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించామని మోర్తాడ్ తహసిల్దార్ కృష్ణ తెలిపారు. మండల కేంద్రమైన మోర్తాడ్ లోని ఆర్ అండ్ బి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రెవెన్యూ అధికారులు భూభారతి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భూములకు సంబంధించిన ఎలాంటి సమస్య పైన అయినా రైతులు దర ఖాస్తు చేసుకోవచ్చని, ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. మండలం పరిధిలోని 9 గ్రా మాలలో నిర్వహించిన భూభారతి సదస్సు ద్వారా వచ్చిన దరఖాస్తుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాలెం గ్రామంలో 58 దరఖాస్తులు రాగా, సుంకేట్ గ్రామంలో 74, ధోన్ పాల్ గ్రామంలో 103, వడ్డాట్ గ్రామంలో 52, తిమ్మాపూర్ గ్రామంలో 48, షెట్ పల్లి గ్రామంలో 50, ధర్మోరా గ్రామంలో 144, డోన్కల్ గ్రామంలో 190 దరఖాస్తులు రాగా అత్యధికంగా మోర్తాడ్ లోనే వివిధ భూ సమస్యలపై 269 దరఖాస్తులు నమోదయ్యాయి. వీటిని వెంటనే ఆన్లైన్ చేస్తున్నామని, తహసిల్దార్ కృష్ణ తెలిపారు. ఇప్పటివరకు మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించిన భూభారతి సదస్సులలో 988 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిని విభాగాల వారీగా నమోదు చేస్తున్నామని తహసిల్దార్ కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమల్లారెడ్డిలో అమ్మకు అక్షరాభ్యాస కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



వయోజన విద్యలో భాగంగా శుక్రవారం మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని మార్కండేయ ఆలయంలోమండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి ఆధ్వర్యంలో సరస్వతి దేవి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివేందుకు పెద్ద ఎత్తున పిల్లల తల్లిదండ్రులు ఉత్సాహం చూపడం అభినందనీయమన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉత్తమ ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. అనంతరం మహిళా సంఘ సభ్యులకు వయోజన విద్యపై అవగాహన కల్పించి ప్రాథమిక విద్య,ఆర్థిక అక్షరాస్యత సాధించాలని సూచించారు. అలాగే మహిళా సమైక్య సభ్యులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యనిర్వాహణ అధికారి లక్ష్మి, గ్రామ ప్రత్యేక అధికారి ఆనంద్, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు

## లోకల్ బాడీ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలి

**సూర్య- బిక్కనూర్**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు నకు పార్టీ నాయకులు కార్యకర్తలు కలసికట్టుగా పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి సూచించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకం రాజు పటేల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా ఇటీవల నియమితులైన బద్దం ఇంద్రకరణ్ రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రకరణ్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, తక్కల్ల బాపురెడ్డి, అల్లాడి సుదర్శన్ ఉన్నారు



## జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిలో స్పెషల్ డ్రైవ్

**సూర్య ఎల్లారెడ్డి**

జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి డీఎస్పీ సుంకరి. శ్రీనివాస రావు నేతృత్వంలో ఎల్లారెడ్డి పట్టణ పరిధిలో శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ డ్రైవ్‌లో భాగంగా హైదరాబాద్ రోడ్ , బాన్సువాడ రోడ్‌లపై ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో సుమారు 200 పెండింగ్ వాహన చలాన్లు క్లియర్ చేయించబడినవిగా, రూ.1 లక్షకు పైగా జరిమానాలు వసూలు చేయడం జరిగిందని ఎస్ఐ మహేష్ తెలిపారు. అలాగే, వాహనాలకు సంబంధించిన చట్టపరమైన పత్రాలు లేని వాటిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. వాహనదారులు రవాణా నిబంధనలు పాటించాలని, ఇటువంటి తనిఖీలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్, ఎస్ఐ మహేష్, ప్రొబేషనరీ ఎస్ఐ అరుణ్, జిల్లా స్పెషల్ పోలీస్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## 7 వ వార్డు నూతన అధ్యక్షుడిగా బేస్త మహేష్

**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాటకుల వినోద్ గౌడ్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ అదేశాల మేరకు ఎల్లారెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాఠకుల వినోద్ గౌడ్ అధ్యక్షతన ఎల్లారెడ్డి పట్టణంలోని 7 వార్డు కమిటీ నూతన అధ్యక్షుని గా బెస్తా మహేష్ ను నియమించడం జరిగిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాటకుల వినోద్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.